క్లుప్తంగా

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో రాజేశ్వర్

వేములవాడఅర్బన్: వేములవాడ తహసీల్దార్ కార్యాలయంలో అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో బుధవారం వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్ బుధ వారం సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా డ్రాఫ్ట్ పబ్లికేషన్ అక్టోబర్ 29న చేయ బడిందని, మొత్తం 2,27,513 మంది ఓటర్లుగా నమోదు అయ్యారన్నారు. నవంబర్ 28వరకు అభ్యంతరాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితా జనవరి 6న ప్రకటించనున్నట్లు చెప్పారు. ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల కోసం ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభమైందని, డిగ్రీ పూర్తై మూడేళ్లు గడిచిన వారు నవంబర్ 6లోపు దరఖాస్తు చేసుకోవాల న్నారు. అనంతరం మైలారం రేష్మా ఎమ్మెల్సీ ఓటుకోసం ఫామ్ 18ని ఆర్డీవో అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహేశ్ కుమార్, డీటి శ్రవణ్‌కుమార్, రాజీకయ పార్టీ నాయకు లు పొలాస నరేందర్, నిత్యానందరావు, రామ స్వామిగౌడ్, హన్మండ్లు తదితరులు ఉన్నారు.

'కేటీఆర్‌తోనే సిరిసిల్ల అభివృద్ధి'



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సిరిసిల్ల అర్బన్: కేటీఆర్‌తోనే సిరిసిల్ల అభివృద్ధి అని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాట్ల మధు అన్నారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డారు. కేటీఆర్ పోరాట ఫలితంగానే విద్యుత్ నియంత్రణ మండలి చార్జీలు పెంచుకుండా ఆపారని, ఇది పూర్తిగా బీఆర్ఎస్ విజయమ న్నారు. 40 ఏళ్లలో జరిగే అభివృద్ధి ఎమ్మెల్యే కేటీ ఆర్ పదేళ్లలో చేశారన్నారు. కేటీఆర్, కేసీఆర్‌ను విమర్శించడం కాకుండా అభివృద్ధిలో పోటీప డాలన్నారు. కేసుల ద్వారా బెదిరిస్తే బీఆర్ఎస్ నాయకులు భయపడరన్నారు. బీఆర్ఎస్ నాయకులు వెంగని మనోహర్, జక్కుల యాద గిరి, కంచర్ల రవి గౌడ్, సింగారం దేవదాస్, స్వామి, ప్రేమ్ కుమార్, అమీర్ రావు, మహేం దర్, రాజేశ్వర్‌రావు, శ్రీనివాస్, నరసింహులు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



ఉద్యోగులను సన్మానిస్తున్న ఈవో వినోద్‌రెడ్డి

వేములవాడఅర్బన్: రాజన్న ఆలయంలో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు పెద్దిరెడ్డి భూంరెడ్డి జూనియర్ అసిస్టెంట్, కొండం శ్రీనివాస్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్, కె. మం గమ్మ స్వీపర్, నారవేని కిషన్ స్వీపర్‌కు ఆలయ ఈవో వినోద్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు కూర గాయల శ్రీనివాస్, ఏఈవోలు శ్రావణ్, జయకు మారి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

వంతెన నిర్మాణం పూర్తిచేయాలి



మాట్లాడుతున్న మనోజ్ కుమార్

వీర్నపల్లి: అడవి పదిరలోని వాగులో వంతెన నిర్మాణ పనులు పూర్తిచేయాలని జాలపెల్లి మనోజ్ కుమార్ బుధవారం డిమాండ్ చేశారు. గ్రామంలో కొన్నినెలల క్రితం వంతెన నిర్మాణ పనులు మొదలైనా నిర్మాణ పనులు మధ్యలో ఆ పారన్నారు. దీంతో విద్యార్థులు, ప్రజలు ఇ బ్బందులకు గురవుతున్నారన్నారు. వంతెన ప క్కన తాత్కాలిక రోడ్డువేసి నిర్మాణం పూర్తి చేయాలన్నారు. పెద్ద రాజం, శంకర్, రాములు, బాబు తదితరులున్నారు.

కుల వివక్షను వీడాలి

ఎల్లారెడ్డిపేట: గ్రామాల్లో ప్రజలు కుల వివక్షను వీడాలని, అభివృద్ధిలో భాగస్వాములు కావాల ని జిల్లా ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యుడు అజ్మీరా తిరుపతినాయక్ అన్నారు. మండలంలోని వెం కటాపూర్‌లో బుధవారం సివిల్స్ రైట్స్ డే నిర్వ హించారు. ఈ సందర్భంగా తిరుపతినాయక్ మాట్లాడుతూ.. గ్రామంలో అన్నివర్గాల ప్రజలు కలిసిమెలిసి ఉండాలన్నారు. ఆర్ఐ సంతోష్, శ్రావణ్, పోలీస్ అధికారి రమేశ్, ఆశా కార్యకర్త లు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

బోయినపల్లి: రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్య, వైద్యం, భూమి, ఇల్లు, ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఐదు అంశాలపై ధర్మ సమాజ్ పార్టీ పోరాటం చేస్తుందని మండల ఇన్‌చార్జి ఎడపల్లి బాబు పేర్కొన్నారు. బుధవా రం మండలకేంద్రంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నవంబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించే ధర్మసమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనం విజయవంతం చేయాలని రూపొం దించిన పోస్టర్ ఆవిష్కరించారు. మండల అ ధ్యక్షుడు కుర్మసురేశ్, తదితరులు పాల్గొన్నారు.

మురుగంతా రోడ్లపైకే..

- ఆ ఊరిలో డ్రైనేజీలు లేవు
- రోడ్లపైనే నిలుస్తున్న మురుగునీరు
- ఏళ్లుగా ఇబ్బంది పడుతున్న ఉప్పరిగూడెం గ్రామస్తులు

గంభీరావుపేట: ఆ గ్రామంలో సీసీరోడ్లు ఉన్నా.. ప్ర జాప్రతినిధుల అలసత్వమో.. అధికారుల అనాలో చిత నిర్ణయం వల్లో మురుగుకాల్వలు (డ్రైనేజీలు) లేకుండానే రోడ్లువేశారు. దీంతో ఇళ్లలోని మురుగు నీరంతా రోడ్లపైకి వస్తోంది. వర్షాలు కురిసినప్పుడు వరదనీరంతా రోడ్లపై నిలిచి పాదచారులు వాహన దారులకు ఏళ్ల తరబడి ఇబ్బందులు తప్పడం లేదు. నిత్యం దోమలు, దుర్వాసనతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇదీ మండలంలోని సముద్రలిం గాపూర్ పంచాయతీ పరిధి ఉప్పరిగూడెం గ్రామ దుస్థితి. నిత్యం పారిశుధ్యం, పరిశుభ్రత అని తెలిపే అధికారులకు మా ఊరి సమస్య కనిపిం చడం లేదా అని గ్రామస్తులు వాపోతున్నారు.

కలుషితమవుతున్న నల్లానీరు

సిరిసిల్ల–కామారెడ్డి ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న సముద్రలింగాపూర్ పంచాయతీ కార్యాలయా నికి కిలోమీటర్ దూరంలో ఉన్న ఉప్పరిగూడెంలో 30 ఇళ్లలో దాదాపు 300 మంది జనాభా ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామవీధుల్లో సీసీరోడ్లు నిర్మించారు. కానీ ఏ వీధిలోనూ డ్రైనేజీ నిర్మించ లేదు. దాదాపు గ్రామంలో అరకిలోమీటర్ మేర డ్రైనేజీ నిర్మిస్తే సమస్య తీరనుంది. ఇళ్లలోని నీటి తోపాటు వర్షాలు కురిసినప్పుడు వరదనీరంతా రోడ్లపైనే నిలుస్తోంది. నల్లానీరు వచ్చే సమయంలో మురుగు ప్రవహిస్తుండడంతో తాగునీరు కలుషిత మవుతోంది. దీంతో దోమలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. అధికారులు స్పం దించి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయా లని గ్రామస్తులు కోరుతున్నారు.



సీసీరోడ్డుపై నిలిచిన వర్షపునీరు



డ్రైనేజీలు లేకుండా వేసిన సీసీరోడ్డు

డ్రైనేజీలు మరిచారు



ఉప్పరిగూడెంలో డ్రైనేజీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. గత ప్ర భుత్వ హయాంలో సీసీ రోడ్లు వేసినా డ్రైనేజీలు నిర్మించలేదు. అర కిలోమీటర్ దూరం డ్రైనేజీ నిర్మాణం చేపడితే గ్రామంలో సమస్య తీరుతుంది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

– పూజం భూమరాజం, గ్రామస్తుడు

నిధులు మంజూరు చేయాలి



మా ఊరిలో రోడ్లు న్నా.. డ్రైనేజీలు లేవు. ఏళ్లుగా ఎవ రికి విన్నవించినా స్పందించడం లేదు. ప్రజలు వివిధ రోగాల బారిన పడి ఆస్పత్రుల పాలవుతున్నారు. వర్షపునీరు, ఇళ్లలోని నీరు రోడ్లపై నిలిచి నడ చేందుకు వీల్లేకుండా మారింది. అధికారులు డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి.

– రాజయ్య, గ్రామస్తుడు

పాఠశాలల్లో దీపావళి వేడుకలు



బోయినపల్లి: విలాసాగర్ హైస్కూల్‌లో దీపావళి వేడుకల్లో ఉపాధ్యాయులు



రుద్రంగి: దీపావళి వేడుకల్లో 'కృష్ణవేణి' పాఠశాల అధ్యాపకులు

బోయినపల్లి: మండలంలోని విలాసాగర్ హైస్కూ క్ల్ ప్రధానోపాధ్యాయుడు బొలగం శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో బుధవారం పాఠశాలలో దీపావళి వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపా ధ్యాయులు ఆనందోత్సాహాలతో పటా కులు పేల్చి సంబరాలు జరిపారు. హెడ్‌మాస్టర్ బొలగం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు పండుగలపై అవగాహన కల్పించేందుకు ప్రతీ పండుగను పాఠశా లలో సాంప్రదాయ రీతిలో నిర్వహిస్తున్నట్లు పేర్కొ న్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని సరస్వతి శుభో దయం ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో దీపావళి వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కొత్తదుస్తులు ధరించి దీపావళిని జరుపు కున్నారు. దీపాకృతిలో విద్యార్థులు వేసిన ఆసనాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

రుద్రంగి: మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో దీపావళి వేడుకలు నిర్వహించారు. కార్య క్రమంలో భాగంగా పాఠశాలలో పూలతో దీపాల ఆకారంలో అందమైన రంగవల్లులు వేసి దీపాలు వెలిగించారు. ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు, డైరెక్టర్లు అధ్యాపకబృందం పాల్గొన్నారు.



తంగళ్లపల్లి : దీపం ఆకృతిలో విద్యార్థులు

బీఆర్ఎస్ వ్యాఖ్యలు సరికాదు



మాట్లాడుతున్న రవీందర్

సిరిసిల్లటౌన్: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేటీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తూ..అందులో తమను ఆపాదించడం సరికాదని ఆసాముల సమన్వయ కమిటీ అధ్యక్షుడు సిరిసిల్ల రవీందర్ అన్నారు. బుధ వారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావే శంలో ఆయన మాట్లాడారు. గతంలో విద్యుత్ సబ్సిడీని 10 హెచ్‌పీల నుంచి 25 హెచ్‌పీలకు చేయాలని తమ ఆసాముల సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు చేపట్టామని, తమ గోడును ఎమ్మెల్యే కేటీఆర్ పట్టించుకోలేదన్నారు. పలుసార్లు సమస్య లను పరిష్కరించాలని కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు వినతులు అందించగా వారు సహ కరించారన్నారు. ఆసాములు సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.

సెస్ చైర్మన్ చిక్కాలకు సన్మానం

ఆసాముల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావును సన్మానించారు. కార్య క్రమంలో కమిటీ అధ్యక్షుడు సిరిసిల్ల రవీందర్, ప్రధాన కార్యదర్శి మండల రాజు, ఆడెపు సాగర్, మంచ సదానందం తదితరులు పాల్గొన్నారు.

పురాతన ఆలయాల అభివృద్ధికి చర్యలు

ముస్తాబాద్: ప్రభుత్వం పురాతన ఆలయాల అభివృ ద్ధికి చర్యలు తీసుకుంటుందని కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల కో కన్వీనర్ కనమేని చక్రధర్‌రెడ్డి అన్నారు. ముస్తాబాద్ శివారులో కొండపై స్వయంభూగా వెల సిన వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణంలో భాగం గా బుధవారం ద్వారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండ చుట్టుప క్కల ఉన్న రైతులు స్వచ్ఛందంగా ఆలయ నిర్మా ణానికి ముందుకురావడం అభినందనీయమన్నా రు. ఆలయ నిర్మాణానికి ప్రభుత్వ సాయం అందే లా చూస్తామన్నారు. అర్చకులు హరీశ్‌శర్మ, నాయ కులు రాజు, వెంకటరాజిరెడ్డి, నర్సింలు, శ్రీని వాస్‌రెడ్డి, లింగారెడ్డి, జాల భిక్షపతి, విఠల్, రాము లు, సత్యం, దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆలయ మరమ్మతు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

పుచ్చకాయపై సీఎం రేవంత్‌రెడ్డి చిత్రం



గంభీరావుపేట: మండలకేంద్రానికి చెందిన సంతోష్‌చారి అనే వడ్రంగి కళాకారుడు పుచ్చ కాయపై సీఎం రేవంత్‌రెడ్డి చిత్రా న్ని గీసి అందరినీ అబ్బురపరిచాడు. సంతోష్‌చారి ప్రతిభను పలు వురు ప్రశంసిస్తున్నారు.

సంక్షిప్త వార్తలు

● పార్టీకోసం పనిచేసే వారికే పదవులు

వేములవాడఅర్బన్: పార్టీకోసం పనిచేసే వారికే పద వులు వరిస్తాయని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్యాల ప్రదీప్ రావు అన్నారు. పట్టణంలోని భీమే శ్వర గార్డెన్‌లో బుధవారం క్రియాశీలక సభ్యత్వా లపై జరిగిన సమావేశానికి హాజరై మాట్లాడారు. పార్టీని బలోపేతం చేసే దిశగా సభ్యత్వాలు చేయాల న్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, జిల్లా ఇన్‌చార్జి చంద్రయ్య, వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ ఘర్త సత్తయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రం మహేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షుడు రేగుల సం తోష్ బాబు తదితరులున్నారు.

● ఏం సాధించారని సంబరాలు ?

ఎల్లారెడ్డిపేట: మండల నాయకులు ఏం సాధిం చారని సంబరాలు జరుపుకుంటున్నారని బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలో బుధవారం ఆయ న మాట్లాడారు. విద్యుత్ చార్జీలను బీఆర్ఎస్ పార్టీ ఆపిందని కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు నాయకు లు క్షీరాభిషేకం చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్సే అన్నారు.

● ఎల్‌వోసీ అందజేత

ముస్తాబాద్: కొండాపూర్‌కు చెందిన చిగురు దేవేం దర్ కుమారుడు చిగురు నీరజ్ నిమ్స్‌లో అత్యవసర పరిస్థితుల్లో చికిత్స పొందుతుండగా, రూ.75వేల ఎల్‌వోసీని బుధవారం అందజేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి తెలిపారు. దేవేందర్ కుమారుడి చికిత్సల నిమిత్తం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేంద ర్‌రెడ్డి సహకారంతో ఎల్‌వోసీ అందజేశామన్నారు.

● ఇంట్లోకి దూరిన పాములు

తంగళ్లపల్లి: మండలంలోని పద్మనగర్ గ్రామపం చాయతీ పరిధిలోని ఓ ఇంట్లోకి బుధవారం రెండు పాములు దూరాయి. దీంతో భయాందోళనకు గురై పాములు పట్టే వ్యక్తికి సమాచారం అందించగా అతను రెండు నాగుపాము పిల్లలను పట్టుకొని ప్లాస్టిక్ సీసాలలో బంధించాడు. దీంతో ఇంట్లోవారు ఊపిరి పీల్చుకున్నారు.

● గొర్రెల అపహరణ

ముస్తాబాద్: మండలకేంద్రంలో చెవుల రాములుకు చెందిన గొర్రెలను బుధవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. రాములు తన ఇంటి పక్కనే ఉన్న పాకలో మంగళవారం రాత్రి గొర్రెల మందను ఉంచాడు. బుధవారం ఉదయం మందలోంచి 10 గొర్రెలను గుర్తు తెలియని వ్యక్తు లు ఎత్తుకెళ్లినట్లు గుర్తించాడు. రూ.1.50లక్షల నష్టం వాటిల్లినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై గణేశ్ తెలిపారు

● ఉత్తమ ఫలితాలు సాధించాలి

సిరిసిల్ల అర్బన్: పట్టణ పరిధి, పెద్దూరులోని ప్రభుత్వ పాఠశాలలో గోపా సిరిసిల్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ బుధ వారం పంపిణీ చేశారు. పట్టణశాఖ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ... విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాల న్నారు. ప్రధాన కార్యదర్శి శ్రీధర్ గౌడ్, కోశాధికారి నాగరాజు, లక్ష్మణ్, ముత్తయ్య, శ్రీనివాస్ ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● భగవద్గీత పఠనంలో విద్యార్థుల ప్రతిభ

సిరిసిల్లటౌన్: భగవద్గీత శ్లోకాల పఠనంలో చిన్నారు లు ప్రతిభ చాటారు. సిరిసిల్లలోని సరస్వతి శిశుమం దిర్ పాఠశాలలో చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో బుధ వారం నిర్వహించారు. జిల్లాస్థాయిలో రాణించిన వారిని త్వరలో నిర్వహించే ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీలకు పంపిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. చిన్మయ మిషన్ ప్రధాన కార్యదర్శి నల్ల సత్యనారాయణ, డాక్టర్ శంకరయ్య, జక్కని రమేశ్, సుంక శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

● తహసీల్దార్‌కు సన్మానం

బోయినపల్లి: మండల తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కాలె నారాయణ రెడ్డిని బుధవారం మండల సెస్ డైరెక్టర్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సభ్యుడు కొట్టెపెల్లి సుధాకర్ మర్యాదపూ ర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా సుధాకర్ తహసీల్దార్‌ను సన్మానించారు.

● దాడికి పాల్పడిన ఇద్దరిపై కేసు

వీర్నపల్లి: వ్యక్తిపై దాడికి పాల్పడిన ఘటనలో ఇద్ద రిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎల్ల గౌడ్ తెలిపారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. రంగంపేటకు చెందిన రాంచందర్‌కు అదే గ్రామాని కి చెందిన లకావత్ రెడ్డి మధ్య హర్వెస్టర్ డబ్బుల వి షయంలో గొడవలు జరుగుతున్నాయి. బుధవారం గ్రామపెద్దల మధ్య పంచాయతీ జరిగింది. దీంతో ఆగ్రహించిన రెడ్డి, అతని కొడుకు చందు రాంచంద ర్‌పై దాడిచేశారు. అడ్డుకోబోయిన రాంచందర్ కుటుంబ సభ్యులను అసభ్యపదజాలతో దూషిం చారు. రాంచందర్ ఫిర్యాదు మేరకు రెడ్డి, చందుపై కేసునమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

● పేదింటి యువతి వివాహానికి చేయూత

ముస్తాబాద్: ఆవునూర్ గ్రామానికి చెందిన మండెపల్లి ఎల్లవ్వ, రా ములు దంపతుల కూ తురు వివాహానికి కాం గ్రెస్ పార్లమెంట్ ఎన్ని కల కో కన్వీనర్ కన మేని చక్రధర్‌రెడ్డి చే యూత అందించారు. పేదరికంతో బాధపడు తున్న రాములుకు రూ.5వేల నగదు అం దించారు.



ముస్తాబాద్: ముస్తాబాద్ మండల వనరుల కేంద్రం ఆవరణలో చేపట్టిన అంగన్‌వాడీ భవన నిర్మాణం నాలుగేళ్లైనా పూర్తికావడం లేదు. కాంట్రాక్టర్ నిధులు సరిపోలేదని పను లు మధ్యలోనే ఆపేశారు. దీంతో ఒకే గదిలో రెండు కేంద్రాలను నిర్వహిస్తున్నారు. అధికారులు నిధులు మంజూరు చేసి అంగన్‌వాడీ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
ఇనాయతుల్లా, ఏఈ, పంచాయతీరాజ్, ఫోన్ నంబర్: 984947438

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440243048, 9705346626

సర్వేకు ప్రజలు సహకరించాలి



ఎల్లారెడ్డిపేట: మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి అఫ్జల్ బేగం



బోయినపల్లి: సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ సీఈవో వినోద్

- జిల్లా వ్యవసాయాధికారి అఫ్జల్ బేగం

ఎల్లారెడ్డిపేట: జిల్లాలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వేకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా వ్యవసాయా ధికారి, మండల ప్రత్యేకాధికారి అఫ్జల్‌బేగం అన్నారు. మండలపరిషత్ కార్యాలయంలో బుధ వారం సర్వేపై అధికారులకు శిక్షణనిచ్చారు. కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైనా బేగం మాట్లా డుతూ.. సర్వే సమయంలో సమస్యలు తలెత్తితే పై అధికారులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్తయ్య, తహసీల్దార్ రామచంద్రం, టీవోటీలు, ఎన్యుమరేటర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ సీసీలు, ఆశా కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కారోబార్‌లు, సర్వే సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

బోయినపల్లి: ప్రభుత్వం చేపడుతున్న సామాజిక, ఆ ర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేను పారద ర్శకంగా నిర్వహించాలని జెడ్పీ సీఈవో ఎస్.వినోద్ పేర్కొన్నారు. మండల పరిషత్‌లో బుధవారం ఎ న్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు నిర్వహించిన శిక్షణ లో పాల్గొని మాట్లాడారు. ఎంపీడీవో భీమ జయశీ ల, తహసీల్దార్ కాలె నారాయణరెడ్డి, ఎంపీవో శ్రీధ ర్,ఈజీఎస్ ఏపీవో వనంసబిత తదితరులున్నారు.

తంగళ్లపల్లి: మండల ప్రజాపరిషత్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో డీఆర్డీవో ఇన్‌చార్జి జిల్లా పంచాయతీ అధికారి శేషాద్రి ఆధ్వర్యంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై శిక్షణ ఇచ్చారు. సర్వే వివరాలు ఏవిధంగా సేకరించాలి, ఎలా నమోదు చేయాలనే అంశాలపై పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలకు అవగాహన కల్పిం చారు. ఎంపీడీవో లక్ష్మీనారాయణ, తహసీల్దార్ జయంత్‌కుమార్, ఎంపీవో మీర్జా బేగ్, సూపరింటెం డెంట్ రమేశ్, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండల పరిషత్ కార్యాలయంలో అధికారులకు సమగ్ర ఇంటింటి సర్వేపై శిక్షణ తరగ తులు నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్లు పాలోజి నా రాయణ, బాల్‌రెడ్డి, శీలకుమార్, శివకుమార్, రా జేశ్ సర్వేపై అవగాహన కల్పించారు. మొదటి విడత నవంబర్ 1 నుంచి 3 వరకు ఇళ్ల జాబితా సిద్ధం చేసు కోవాలని, రెండో విడత 6 నుంచి నెలాఖరు వరకు ఇంటింటి సర్వే నిర్వహించాలని సూచించారు. శిక్ష ణలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

ముస్తాబాద్: ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వేను పారదర్శకంగా చేపట్టాలని నోడల్ ఆఫీసర్ లత అన్నారు. మండల పరిషత్, రైతువేదికల్లో ఎన్యు మరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ తరగతులను నిర్వ హించారు. నోడల్ ఆఫీసర్ మాట్లాడుతూ మండలం లో 128 మంది ఎన్యుమరేటర్లతో పాటు 14 మంది సూపర్‌వైజర్ల పర్యవేక్షణలో సర్వే జరుగుతుందన్నా రు. తహసీల్దార్ సురేశ్, ఎంపీడీవో రాజేందర్, ఎంపీ వో బీరయ్య, ఏఎస్‌వో, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, మండలవనరుల కేంద్రంలో మండలం లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ఎన్యుమరే టర్లకు బుధవారం శిక్షణ ఇచ్చారు. మండలంలోని 33 గ్రామ పంచాయతీలకు గాను 141 మంది ఎన్యు మరేటర్లను నియమించినట్లు తెలిపారు. కార్యక్ర మంలో సందీప్ రెడ్డి, జగన్మోహన్, సదానందం, రాజు, అనిల్‌కుమార్ శిక్షణనిస్తున్నట్లు నోడల్ అధి కారి పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి ఎంఏ ఫారూక్, ఎంపీడీవో శశికళ, ఎంఈవో శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: వీర్నపల్లి మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై మండల నోడల్ అధికారి జి. నర్సింహులు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమం లో ఇన్‌చార్జి తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీవో వాజీద్ , ఎంఈవో తుమ్మ శ్రీనివాస్, ఉపాధ్యాయు లు ప్రేమ్‌సాగర్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల సంబరాలు



వేములవాడ అర్బన్: రాజన్న ఆలయం ముందు సంబరాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



ఎల్లారెడ్డిపేటలో మాజీ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే కేటీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

వేములవాడఅర్బన్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపుమేరకు వేముల వాడ రాజన్న ఆలయం ముందు బుధవారం బీఆర్ ఎస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదినెలలు కాగానే ప్రజలపై విద్యుత్ భారం మోపాలని నిర్ణయిస్తే బీఆర్ఎస్ అడ్డుకుందన్నారు. కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి రామచందర్, నరాల శేఖర్, గోలి మహేశ్, బండ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

ఎల్లారెడ్డిపేట: ఈ ఆర్సీ నిర్ణయంపై అన్ని నియోజక వర్గాల్లో సంబరాలు నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునివ్వగా మండ లకేంద్రంలో సంబరాలు నిర్వహించారు. మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, మాజీ జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు మాట్లాడారు. కా ర్య క్రమంలో నాయకులు కొండ రమేశ్‌గౌడ్, అందే సు భాష్, గుల్లపల్లి నర్సింహారెడ్డి, నర్సింలు, శ్రీ నివాస్ రెడ్డి, మధు, జబ్బర్, సురేశ్, దేవరాజు, అనిల్, నాగ రాజు, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.